## క్లుప్తంగా

### నేడు టెక్కలిపాడులో దాసన్న ప్రచారం

జలుమూరు: టెక్కలిపాడు గ్రామంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పర్యటించి ఎన్నికల ప్రచారం చేస్తారని ఎంపీపీ వాన గోపి ఆదివారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

### చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఆమదాలవలస రూరల్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో రద్దీ జంక్షన్ల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎండలు అధికంగా ఉన్నందున గ్రామ పంచాయతీల్లో చలివేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు.

### ఓటు హక్కుపై అవగాహన



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

హిరమండలం: మండలంలోని సుభలయ ఆర్ అండ్ఆర్ కాలనీ 291 పోలింగ్ కేంద్రం పరిధిలో మండల ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఎన్నికలు–ఓటరు ప్రాధాన్యత' అనే అంశంపై వివరించారు. ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై చైతన్యపరిచారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

జలుమూరు: మండల పరిధి కరవంజ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల ఆరో తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ డి.గణేష్ పట్నాయక్ ఆదివారం తెలిపారు. ఈ నెల 21వ తేదీన పరీక్ష జరగనున్న పరీక్షను ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంగ్లిష్, తెలుగు మీడియంలో రాయవచ్చునని చెప్పారు.

### ముత్యాలపోలమ్మా.. చల్లగా చూడమ్మా



కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

మెళియాపుట్టి: చాపర గ్రామదేవత ముత్యాల పోలమ్మ ఆలయ ఏడో వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వేకువజాము నుంచే అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు, హోమకార్యక్రమాలు చేశారు. ఆలయ నిర్మాణం చేపట్టి ఏడు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో వార్షికోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. గ్రామదేవత చల్లని చూపు గ్రామ ప్రజలపై ఉండాలని, చక్కగా పంటలు పండి సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు. పలువురు గ్రామస్తులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

### సందడిగా విద్యార్థులకు వీడ్కోలు



నృత్యం చేస్తున్న చిన్నారులు

సారవకోట: అవలింగి జేబీటీ పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఆదివారం సందడిగా జరిగింది. పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ పిల్లల విద్యాభివృద్ధికి తీసుకోవల్సిన సలహాలు, సూచనలిచ్చారు. వీడ్కోలు సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు జానపద, దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శన చేసి అలరించారు.

### ఒడియా కళాకారులకు సౌకర్యాలు కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న సంఘ ప్రతినిధులు

కంచిలి: ఆంధ్రప్రదేశ్‌లో నివాసముంటున్న ఒడియా కళాకారులకు గృహాలు, పింఛన్లు, మృదంగం, కంజర, డోలక్, హార్మోనియం తదితర కళా పరికరాలు అందించి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి నివేదించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం కుంబరినౌగాం పంచాయతీ లక్ష్మీపురంలో లిమ్మేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఒడియా కళాకారులు మహా సంఘం ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఆంధ్రాలో నివాసముంటున్న 46 మంది ఒడియా కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఖగేశ్వర గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి సాహు, కార్యదర్శి సురేష్ కుమార్ పాణిగ్రాహి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.



కొత్తూరు: పెదరాజపురంలో ఓట్లను అభ్యర్థిస్తున్న రెడ్డి శాంతి



నరసన్నపేట: మాకివలస కాలనీలో ప్రచారం చేస్తున్న ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట: ఓటు వేయమని వృద్ధుడుని కోరుతున్న ధర్మాన రామలింగన్నాయుడు



పోలాకి: చిన్నజడూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య



పోలాకి: కృష్ణదాస్ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు

# సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆమదాలవలస రూరల్: గడిచిన ఐదేళ్లలో ప్రజలకు చేకూరిన సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను అందించిన విషయాన్ని గమనించాలని కోరారు. ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో పార్టీ అభ్యర్థులు, నాయకులు ఆదివారం ప్రచారం చేపట్టి ఓట్లను అభ్యర్థించారు. ఆమదాలవలస మండలంలోని దన్నానపేట, సంతకొత్తవలస, మునగవలస గ్రామాల్లో స్పీకర్, నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని సీతారాం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటేనే సంక్షేమం పారదర్శకంగా అందుతుందనే విషయం ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెల్లవారుజామునే పింఛన్‌ను ఇంటి వద్దకే తీసుకువచ్చి అందించాలన్నా, పిల్లల ఉన్నత చదువుల కోసం, ఖరీదైన వైద్యం పేదలకు సక్రమంగా అందాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం జగనన్న ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, సంక్షేమం కోసం జగన్‌కు అండగా నిలవాలన్నారు. చంద్రబాబుకు అవకాశం ఇస్తే మళ్లీ జన్మభూమి కమిటీలతో ప్రజలను దోపిడీ చేస్తారని అన్నారు. మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి టీడీపీ నాయకులు గ్రామానికి వస్తే గతంలో ఏమి అభివృద్ధి చేశారో నిలదీయాలన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, సర్పంచ్ రాయి చిన్నారావు, పీఏసీఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దన్నాన సత్యన్నారాయణ, దన్నాన అజయ్‌కుమార్, బెండి గాంధీ, అంబటి లక్ష్మణరావు, బగాది ఎర్రంనాయుడు, దన్నాన రవికుమార్, చిగురుపల్లి దశరథ, పాలవలస మన్మథరావు పాల్గొన్నారు.

కొత్తూరు: గొట్టిపల్లి గిరిజన పంచాయతీ పరిధి ఎత్తైన కొండల్లో ఉన్నో పెదరాజపురం, బూతాలగూడతో పాటు పలు గ్రామాల్లో పాతపట్నం నియోజకవర్గం అభ్యర్థి రెడ్డి శాంతి ప్రచారం నిర్వహించారు. ఫాన్స్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. గిరిజనుల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వాలు చేయని పోడు చేస్తున్న కొండ ప్రాంత భూములకు డీకేటీ పట్టాలు మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా పథకం మంజూరు చేయించినట్లు చెప్పారు. గిరిజన మహిళలతో రెడ్డి శాంతి మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కలమట రమేష్‌బాబు, సర్పంచ్‌లు యర్లంకి ధర్మారావు, కుంచాల రత్నాలు, నాగేంద్ర, పెదకోట సాదుబాబు, నక్క వెంకటరావు, బోజ్జాడ చక్రపాణి కల్లపల్లి వైకుంఠరావు, ఎంపీటీసీ సభ్యుడు అగతమూడి నాగేశ్వరరావు, వనుము లక్ష్మీనారాయణ, నాయకులు తిర్లింగి మోహనరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మోహనరావు, పార్టీ మండల కార్యదర్శి మఠం పూర్ణ, ప్రచార కార్యదర్శి పంకజ దాస్, సంట్యాన తమ్మినాయుడు, పిన్నింటి శేషగిరి, లింగం, మఠం పూర్ణ లొతుగెడ్డ రవి, పి.నాయుడు, కుంచాల రాంబాబు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: దన్నానపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: వసుంధర గ్రామంలో ఓట్లను అభ్యర్థిస్తున్న రెడ్డి శ్రావణ్

మెళియాపుట్టి: పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి తనయుడు శ్రావణ్ గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా వసుంధర, కొసమాలల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, యువకులను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా సంక్షేమ పాలనను వివరించి.. తన తల్లి రెడ్డి శాంతిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, మండల నాయకులు ఉదయ్‌కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు యు.బాలరాజు, సర్పంచ్‌లు సలాన అప్పలనాయుడు, ఉర్లాన రవి, ఎంపీటీసీ సభ్యుడు సలాన చిట్టి, కోఆప్షన్ సభ్యుడు భాస్కర్‌దాస్, పున్నయ్య, నాయకులు జయమునిరావు, నక్క బాబూరావు, కూర్మారావు ఉన్నారు.



ఎల్.ఎన్.పేట: తురకపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఓం శ్రీకృష్ణ

నరసన్నపేట: పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని, టీడీపీ మాయ కూటమికి తగిన బుద్ధి చెప్పాలని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మాకివలస, కిల్లాం గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారానికి వస్తేనే సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు అవుతాయని.. దీనిని ప్రజలు గమనించాలన్నారు. టీడీపీ కూటమిని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేడాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు ఆయన కుమారులు కృష్ణచైతన్య, రామలింగన్నాయుడులను కిల్లాం, మాకివలసల్లో ప్రజలు హారతులు పట్టి, తిలకాలు దిద్ది బ్రహ్మరథం పట్టారు. పొందర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజాపు హైమావతి, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతు రామారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రౌతు శంకరరావు, మాకివలస సర్పంచ్ మోహనరావు, ఎంపీటీసీ సభ్యుడు యాళ్ల అప్పలనాయుడు, నాయకులు యాగేటి కృష్ణ, నీలయ్య, యాళ్ల కృష్ణంనాయుడు, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.



సరుబుజ్జిలి: గోనెపాడులో ప్రచారం చేస్తున్న చిరంజీవినాగ్

ఎల్.ఎన్.పేట: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ తురకపేట, కృష్ణాపురం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. మరిన్ని సంక్షేమ పథకాలు పొందాలన్నా, మరింత అభివృద్ధిని సాధించుకోవాలన్నా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కింతలి చిరంజీవి, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, లక్ష్మీనర్సుపేట సర్పంచ్ ముగడ దివాకర్, నాయకులు రెడ్డి సీతారాం, చింతాడ అప్పలనాయుడు, బలగ గోవిందరావు ఉన్నారు.

పోలాకి: జడూరు, పిరువాడ పంచాయితీల్లో వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన క్రిష్ణచైతన్య ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండలపరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ యువజన నాయకుడు ధర్మాన రామలింగంనాయుడు, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, గొల్లంగి ఆసిరితాత, దంత రమణ, చౌదరి శ్రీను, రాంబాబు ఉన్నారు.

పాతపట్నం: లాబర గ్రామంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ ఎన్నికల ప్రచారం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేడాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఉన్నారు.

కొత్తూరు: ఆల్తి పంచాయతీ పరిధి తామరగూడ, ఇప్పిగూడ, రాయిగూడ, నాయుడు గూడ, రేంగూడ, కల్లంగూడ గిరిజన గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. గిరిజనుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, సర్పంచ్ సాదుబాబు, సవర విజయకుమార్, వై.ధర్మారావు, ఎస్.అశోక్‌కుమార్, ఎన్.వెంకటరావు, నాగేంద్ర, ఎంపీటీసీ సభ్యులు వనుము లక్ష్మీనారాయణ, అగతమూడి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ,సవర డిల్లీశ్వరరావు, నాయకులు పి.వి. సంజీవరావు, లింగం, అశోక్‌కుమార్ ఉన్నారు.

సరుబుజ్జిలి: రాష్ట్రంలో అన్నిరంగాలను అభివృద్ధి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి సహకరించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ కోరారు. గోనెపాడు గ్రామంలో పార్టీ సీనియర్ నేత మామిడి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చిరంజీవినాగ్ ప్రతీ ఇంటికి వెళ్లి ఆమదాలవలస శాసనసభ అభ్యర్థి తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, పార్టీనేతలు పేడాడ చిరంజీవరావు, బద్రి రామారావు ఉన్నారు.



పాతపట్నం: లాబర ప్రచారం చేస్తున్న ఎంపీపీ సావిత్రమ్మ, నాయకులు



కొత్తూరు: తామరగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు

## 'అవ్వాతాతలపై టీడీపీకి అంతకక్ష ఎందుకు'

కొత్తూరు: అవ్వాతాతలకు ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్న గ్రామ వలంటీర్లను కోర్టు ద్వారా తప్పించిన టీడీపీ నేతలకు వారిపై ఎందుకు అంత కక్షసాధింపు అని కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ ప్రశ్నించారు. ఆల్తి గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను తప్పించడంతో పింఛన్ లబ్ధిదారులు గ్రామ సచివాలయాల చుట్టూ తిరగక తప్పదన్నారు. నిస్వార్థంగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్న వలంటీర్లపై టీడీపీ ఈవిధంగా విషం కక్కిందన్నారు. సంక్షేమ పథకాలతో పాటు పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను తొలగించడంతో చంద్రబాబునాయుడుకు వృద్ధుల ఉసురు తగలడం ఖాయమన్నారు. వలంటీర్లంటే చంద్రబాబుకు భయం పట్టుకుందన్నారు. సర్పంచ్‌లు వై.ధర్మరావు, ఎస్.వెంకటరావు, నాగేంద్ర, విజయకుమార్, అశోక్‌కుమార్, నాయకులు ఎ.రవి, పి.నాయుడు, లింగం, నాయుడు ఉన్నారు.



మాట్లాడుతున్న సూర్యనారాయణ

## ఘనంగా ఈస్టర్ పండుగ



ఆమదాలవలస: ఈస్టర్ పండుగ జరుపుకుంటున్న క్రైస్తవులు

ఆమదాలవలస: పట్టణంలోని హౌస్ ప్రేయర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ శామ్యూల్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. సర్వలోక కల్యాణార్థమై ఏసుక్రీస్తు శిలువలో మరణించి తిరిగి ఆదివారం పునరుద్ధానుడైనడని.. సజీవుడై ఉన్న ఏసుని అనేకులకు ప్రకటిస్తూ ఈ శుభ సందేశం స్నేహితులకు బంధువులకు తెలియజేస్తూ ఆరాధించేటటువంటి గొప్ప పండుగ ఈస్టర్ అని వివరించారు. 40 రోజులు ఉపవాసాల అనంతరం ఏసుప్రభు అయ్యే ఈ దినం క్రైస్తవులకు ఎంతో పర్వదినం అన్నారు. కార్యక్రమంలో పాస్టర్ అహరోన్ రాజ్, సంసోన్ బొర్నో, సౌమ్య బాలలక్ష్మి, సింహాచలం దానియేల్ పేతురు ఉన్నారు.



పాతపట్నం: ర్యాలీ చేస్తున్న ఫాస్టర్లు

పాతపట్నం: పాతపట్నం మండల కేంద్రంలో ఫాస్టర్స్ ఫీలోషిఫ్ ఆధ్వర్యంలో పునరుత్థాన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్స్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏసు మార్గంలో నడవాలని, శాంతి కోసం పాటుపడాలన్నారు. పాతపట్నం నీలమణిదుర్గ ఆలయం నుంచి మార్కెట్ యార్డు, ఆస్పత్రి కూడలి, ఆల్ఆంధ్రరోడ్డు, మార్కెట్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్లకార్డు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు.

## కరుణించమ్మా..కిల్లమ్మ..



కిల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

మందస: కిల్లమ్మతల్లి.. ఎంతో పవిత్రత గల దైవం. మంజూష(మందస) సంస్థానాన్ని రాజుల పరిపాలనలో మందస కేంద్రంగా ఏడుగురు అమ్మవార్ల ఆలయాలను నిర్మించారు. వీరంతా అక్కా, చెల్లెల్లుగా పూర్వీకులు చెబుతారు. మందస మండలంలోని పిడిమందసలో కిల్లమ్మతల్లి ఆలయం ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వెళ్లిన ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకున్నారు. మాజీ సర్పంచ్ బాలక విజయశ్రీ, యువజన నాయకుడు గుంపు జగదీష్ పాల్గొన్నారు.

## చేసిన సేవలతోనే గుర్తింపు

పాతపట్నం: విధినిర్వహణలో చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపు తీసుకువస్తాయని పాతపట్నం ఫారెస్ట్ రెంజర్ ఆర్.రాజశేఖర్ అన్నారు. పాతపట్నం అంతరాబ ఫారెస్ట్ కార్యాలయంలో బీటు అధికారి కిల్లి లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ దంపతులను సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి పెద్దిన యశస్వి, ఎల్.ఈశ్వరరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



పాతపట్నం: లక్ష్మీనారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## ఆశ్రమానికి రూ. 20 వేల సాయం

హిరమండలం: స్థానిక ప్రేమసాయి వృద్ధాశ్రమానికి విశ్రాంత అధికారి వై.సుధాకర్, పద్మావతి దంపతులు రూ.20 వేలు వితరణ చేశారు. ఆశ్రమంలో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాకుళం నగరానికి చెందిన నీటిపారుదల శాఖ రిటైర్డ్ డీఈ సుధాకర్ సాయం చేసేందుకు ముందుకొచ్చారు. సుధాకర్ దంపతులు ఆశ్రమాన్ని ఆదివారం సందర్శించారు. కోఆర్డినేటర్ సాయిబాబాకు నగదు అందించారు. సుధాకర్ మాట్లాడుతూ ఆశ్రమ నిర్వాహణ బాగుందని అభినందించారు. ఎం.మల్లేశ్వరరావు మాస్టారు, శార్వాణి ఆశ్రమ కమిటీ సభ్యులు బి.సురేష్ (చంటి మాస్టారు), మేనేజర్ జయరాం, నరసింహమూర్తి ఉన్నారు.



హిరమండలం వృద్ధాశ్రమంలో నగదు అందిస్తున్న దృశ్యం

## నవోదయకు పలువురు ఎంపిక



సాయి నితిన్



ప్రన్నూక్



హిమశ్రీ

సారవకోట: చీడిపూడి ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థి గుంట ముక్కల సాయినితిన్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పాటోజు శ్రీనివాసరావు తెలిపారు.

హిరమండలం: అంబావల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గొటివాడ ప్రన్నూక్ జవహార్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్టు హెచ్ఎం ఎల్.వి.రమణ తెలిపారు.

సరుబుజ్జిలి: గోనెపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని సీపాన హిమశ్రీ కూడా నవోదయకు ఎంపికైనట్టు మండలవిద్యాశాఖాధికారులు డి.బాలరాజు, కె.శ్రీనివాసరావు తెలిపారు. సరుబుజ్జిలి స్కూల్‌కాంప్లెక్స్ చైర్మన్ బొత్స వెంకటరమణ, సీఆర్ఎంటీ బెండి చిన్నారావు హిమశ్రీని అభినందించారు.